aruhi
aruhi group
BBTV
BBTV TELUGU
BBTVNETWORK

తెలుగు దినపత్రిక
నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

ఆదివారం
15-02-2026 సంపుటి : 01 సంచిక : 18 పేజీలు : 08 వెల : ₹5/- RNI NO : TGTEL/26/A0738

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From HYDERABAD,VIJAYAWADA తెలంగాణ , ఆంధ్రప్రదేశ్. www.mahaaprabha.com MAHAAPRABHA.DAILY




## ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

- మోదీ ప్రభుత్వం వాళ్ల ఇంటికెళ్లి కొట్టింది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శలు

న్యూఢిల్లీ,-14 ఫిబ్రవరి(మహాప్రభ).
కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శనివారం కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్జికల్? స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పిందని వ్యాఖ్యానించారు. 2019 ఫిబ్రవరి 14 జరిగిన పుల్వామా ఉగ్రదాడిని ఉటంకిస్తూ, ప్రతీకారం తీర్చుకునే కొత్త సంప్రదాయానికి మోదీ శ్రీకారం చుట్టారని షా పేర్కొన్నారు. యూపీఏ పాలనలో పాకిస్థాన్ ఉగ్రవాదులు, భారత సైనికులపై తీవ్ర స్థాయిలో దాడులు జరిపారని ఆరోపించారు. కానీ మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన సైనికులు, శత్రువుల భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాదులను అంతమొందించారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని కారైకల్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లకు నివాళులర్పించారు.

-మిగతా 3 లో



‘హంగ్’లపై

# రాజకీయం

## పీఠాలను దక్కించుకునేందుకు పార్టీల వ్యూహాలు

- 36 మున్సిపాల్టీల్లో మెజారిటీ పీఠాలపై కాంగ్రెస్ దృష్టి
- నిజామాబాద్‌లో మద్దతిస్తే బోధన్ చైర్మెన్ సీటు ఆశిస్తున్న ‘పతంగి’ పార్టీ
- మల్లగుల్లాలు పడుతున్న కాంగ్రెస్
- మేయర్ రేసు నుంచి తప్పుకున్న బీజేపీ?
- కరీంనగర్‌పైనా అధికార పార్టీ కన్ను
- అన్ని మున్సిపల్స్ నుంచి క్యాంప్‌నకు తరలిన ‘విజేతలు’

హైదరాబాద్-14 ఫిబ్రవరి(మహాప్రభ).
రాష్ట్రంలో జరిగిన 116 మున్సిపల్, ఏడు మున్సిపల్ కార్పొరేషన్‌ల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌పార్టీ 66 మున్సిపాల్టీలను, నాలుగు మున్సిపల్ కార్పొరేషన్లను కైవసం చేసుకుంది. 13 మున్సిపాల్టీలను బీఆర్ఎస్ దక్కించుకుంది. ఇంకా 36 మున్సిపాల్టీలు, మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో పాలకవర్గం ఏర్పడేందుకు కావాల్సిన మెజార్టీ స్థానాలు దక్కలేదు. హంగ్ ఏర్పడింది. ఇందులో కొన్ని ఇతర పార్టీలు, స్వతంత్రుల మద్దతుతో దక్కించుకునే మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లు ఉండగా, ఎక్స్ అఫిషియో సభ్యులతో బయటపడే మున్సిపాలిటీలు మరికొన్ని ఉన్నాయి.

-మిగతా 2 లో




## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ -14 ఫిబ్రవరి(మహాప్రభ).
తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా

-మిగతా 3 లో



## వింటర్ ఒలింపిక్స్‌లో వింత కష్టం..

- మంచు కొండల్లో కండోమ్స్ కొరత
- మూడు రోజుల్లోనే 10 వేల స్టాక్ ‘క్లీన్ స్వీప్’.. అవాక్కైన నిర్వాహకులు
- మైనస్ డిగ్రీల చలి.. అథ్లెట్ల ‘వేడి’కి స్టాక్ ఫ్రీజ్: నెటిజన్ల చమత్కారాలు
- అంచనాలను మించిన ‘ఇండోర్ యాక్టివిటీస్’.. ..... హుటాహుటిన కొత్త స్టాక్ ఆర్డర్
- పతకాల వేట పక్కనపెట్టి.. కండోమ్స్ స్టాక్‌పైనే ఇప్పుడు హాట్ డిస్కషన్!

న్యూఢిల్లీ -14 ఫిబ్రవరి(మహాప్రభ).
ఇటలీ వేదికగా జరుగుతున్న వింటర్ ఒలింపిక్స్‌లో ఇప్పుడు పతకాల వేట కంటే మరో అంశం హాట్ టాపిక్‌గా మారింది. క్రీడా గ్రామంలో అథ్లెట్ల కోసం ఏర్పాటు చేసిన కండోమ్స్ నిండుకోవడంతో నిర్వాహకులు తలపట్టుకుంటున్నారు. ఊహించిన దానికంటే ముందే స్టాక్ ‘క్లీన్ స్వీప్’ అవ్వడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

**అసలేం జరిగింది?**
సాధారణంగా ఒలింపిక్ క్రీడల్లో అథ్లెట్ల ఆరోగ్య భద్రత దృష్ట్యా నిర్వాహకులు ఉచితంగా కండోమ్స్‌ను పంపిణీ చేస్తుంటారు. ఈ వింటర్ ఒలింపిక్స్ కోసం దాదాపు 10,000 కండోమ్స్‌ను అందుబాటులో ఉంచారు. అయితే, ఆటలు మొదలైన కేవలం మూడు రోజుల్లోనే ఆ స్టాక్ మొత్తం

-మిగతా 3 లో

## క్యాన్సర్ రోగులకు భారీ ఊరట

- దేశవ్యాప్తంగా డే కేర్ సెంటర్లు
- రాష్ట్రాల జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు
- రాబోయే మూడేళ్లలో అందుబాటులోకి
- కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,-14 ఫిబ్రవరి(మహాప్రభ).
క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ

-మిగతా 3 లో

దేశంలోనే తొలి ‘అండర్‌వాటర్

## రోడ్ కం రైల్ టన్నెల్’

### కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్

- బ్రహ్మపుత్ర నది కింద మెగా ప్రాజెక్టు: రూ. 18,662 కోట్ల కేటాయింపు
- 6 గంటల ప్రయాణం.. ఇకపై కేవలం 20 నిమిషాల్లోనే!
- గోపూర్-నుమాలిఘడ్ మధ్య తగ్గనున్న 200 కిలోమీటర్ల దూరం
- ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి మైలురాయి
- వ్యాపార, వాణిజ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం



న్యూఢిల్లీ -14 ఫిబ్రవరి(మహాప్రభ).
దేశంలో మొదటిసారి అండర్ వాటర్ రోడ్ కం రైల్ టన్నెల్ నిర్మాణం కాబోతుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అసోంలో చేపట్టనున్న అండర్ వాటర్ ట్విన్ ట్యూబ్ రోడ్ కం రైల్ టన్నెల్ ప్రాజెక్ట్‌కు రూ.18,662 కోట్లు (2.5 బిలియన్ డాలర్లు) ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ (సీసీఈఏ) అంగీకరించింది. త్వరలో అసోం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్రహ్మపుత్ర నదిపై గోపూర్-నుమాలిఘడ్ మధ్య ఈ ప్రాజెక్టు చేపడుతారు. ఈ ప్రాజెక్టు ప్రధానంగా అసోం ప్రగతితోపాటు ఇతర రాష్ట్రాల అభివృద్ధికి ఉపయోగపడనుందని కేంద్రం తెలిపింది.


-మిగతా 3 లో

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

- గూడె బేల్లూరు - మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు
- 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, -14 ఫిబ్రవరి(మహాప్రభ).
కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు- తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్‌ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు.దీంతో పాటు హైదరాబాదు పనాజీ

-మిగతా 3 లో




కరీంనగర్ మేయర్ పీఠం

# బీజేపీదే

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం

- ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలుప్రతి ఎన్నికల్లోను కాంగ్రెస్,
- బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుంది
- కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉంది
- కేంద్రమంత్రి బండి సంజయ్




హైదరాబాద్ -14 ఫిబ్రవరి(మహాప్రభ).
అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజెక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా

-మిగతా 3 లో



## దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

- ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!
- అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,-14 ఫిబ్రవరి(మహాప్రభ).
కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ ‘ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్’గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు

-మిగతా 3 లో




## 16న ఏపీకి వస్తున్న బిల్‌గేట్స్

- బిల్ గేట్స్‌ను 3 సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే’
- తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం బిల్ గేట్స్‌ను రప్పించా
- ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది

అమరావతి,-14 ఫిబ్రవరి(మహాప్రభ).
: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 16న సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో సీఎం చంద్రబాబు ఈ విషయం వెల్లడించారు. ’ఎల్లుండి అమరావతికి బిల్ గేట్స్ వస్తున్నారు. బిల్ గేట్స్‌ను 3 సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే’ అని సగర్వంగా ప్రకటించారు. తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం గేట్స్‌ను రప్పించానని, ఇప్పుడు సంజీవని పథకం కోసం పిలిపిస్తున్నామని వివరించారు.

-మిగతా 3 లో

# ప్రధాని మోదీ మణిపూర్ వెళ్లేందుకు విమానం టిక్కెట్లు బుక్ చేసిన కాంగ్రెస్..

**న్యూఢిల్లీ: -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
భారత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష కాంగ్రెస్.. విమాన టిక్కెట్లు బుక్ చేసింది. అసోం నుంచి ప్రధాని మోదీ మణిపూర్ వెళ్లేందుకు విమాన టిక్కెట్లు బుక్ చేసినట్లు కాంగ్రెస్ నేత పవన్ ఖేరా తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా టికెట్‌ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ప్రధాని మోదీ శనివారం అసోంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అయితే, అసోంకు సమీపంలోనే ఉన్న మణిపూర్‌కు ఎందుకు వెళ్లడం లేదని కాంగ్రెస్ ప్రశ్నించింది. కొంతకాలంగా మణిపూర్ ఆందోళనలతో అట్టుడుకుతున్న సంగతి తెలిసిందే. చాలా ఏళ్లుగా అక్కడ హింస ఆగడం లేదు. అలాంటి చోటుకు ప్రధాని వెళ్లి, శాంతి భద్రతల్ని పరిరక్షించాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ ఏడాది ఎన్నికలు జరగనున్నాయి కాబట్టి.. అసోం




రాష్ట్రానికి ప్రాధాన్యమిచ్చారని, మణిపూర్‌ను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ విమర్శించింది. ఈ అంశంపై కాంగ్రెస్ అగ్రనేత పవన్ ఖేరా ప్రధానిపై విమర్శలు గుప్పించారు. "అసోంలోని గుహవటి నుంచి మణిపూర్ రాజధాని ఇంఫాల్‌కు విమానంలో గంటలో వెళ్లొచ్చు. మీరు (మోదీ) ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే ప్రాధాన్యం ఇస్తారు. మణిపూర్‌ను అలా వదిలేయకూడదు. 2023 నుంచి ఈ రాష్ట్రం మండుతూనే ఉంది. మీరు ఇవాళ అసోంలో ఉన్నారు. అసోం నుంచి మణిపూర్ గంటలో వెళ్లొచ్చు. దయచేసి అక్కడికి వెళ్లండి. ప్రధాని భరోసా కల్పిస్తే ప్రజలు ధైర్యంగా ఉంటారు. మీరు అక్కడికి వెళ్లేందుకు మేం విమాన టిక్కెట్లు కూడా బుక్ చేశాం. మీ నెంబర్ లేదు కాబట్టి, ఇక్కడ మీ విమాన టిక్కెట్ పోస్ట్ చేస్తున్నా. ఈ టికెట్ వాడుకోండి. ప్రధాని జాగ్రత్తగా చూసుకుంటాడని నిరూపించండి" అని పవన్ ఖేరా తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. మణిపూర్‌లో 2023లో కుకీ, మెయిటీ తెగల మధ్య చెలరేగిన ఘర్షణలు ఇంకా తగ్గని సంగతి తెలిసిందే. ఈ ఘటనల్లో 250 మందికిపైగా మరణించారు. ఇదే అంశంలో ప్రధాని, కేంద్ర ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.

# బంగ్లాదేశ్‌లో గెలిచిన ముగ్గురు హిందువులు..

## బీఎన్‌పీ నుంచి విజయం

**న్యూఢిల్లీ: -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
బంగ్లాదేశ్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో బీఎన్‌పీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోబోతున్న బీఎన్‌పీ తరఫున ముగ్గురు హిందువులు విజయం సాధించారు. మొత్తం ఆరుగురు మైనారిటీలకు బీఎన్‌పీ టిక్కెట్లివ్వగా అందులో నలుగురు గెలిచారు. వారిలో ముగ్గురు హిందువులున్నారు. దీంతో ఆ పార్టీ మైనార్టీలకు కూడా ప్రాధాన్యం ఇచ్చినట్లైంది. బంగ్లాదేశ్ పార్లమెంట్‌లో హిందువులకు ప్రాతినిధ్యం దక్కింది. 13వ పార్లమెంటరీ ఎన్నికల్లో బీఎన్‌పీ.. మిత్ర పక్షాలతో కలిసి 209 సీట్లలో విజయం సాధించింది. తారిఖ్ రహమాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. బీఎన్‌పీ తరఫున ఢాకా-3 స్థానం నుంచి హిందువు, సీనియర్ లీడర్ అయిన



గయేశ్వర్ చంద్ర రాయ్ విజయం సాధించారు. ఆయనకు 99,163 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, జమాత్ పార్టీ అభ్యర్థి ఎండీ షాహినూర్ ఇస్లాంకు 83,264 ఓట్లు వచ్చాయి. ఈయన గతంలో బీఎన్‌పీ తరఫున కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. మరో హిందువు, బీఎన్‌పీ వైస్ ఛైర్మన్ నితాయ్ రాయ్ చౌదురి మగుర-2 స్థానం నుంచి భారీ మెజారిటీతో గెలిచారు. ఆయనకు 147,896 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, జమాత్ పార్టీ అభ్యర్థి ముస్తాహిద్ బిల్లాకు 117,018 ఓట్లు వచ్చాయి. రంగమతి అనే మరో స్థానం నుంచి అడ్వకేట్ అయిన దీపెన్ దేవాన్ అనే హిందూ అభ్యర్థి 31,222 ఓట్లతో గెలుపొందారు. ఆయన తన సమీప ఇండిపెండెంట్ అభ్యర్థి పహేల్ చక్మాపై గెలిచారు. చక్మాకు 21,544 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇలా గయేశ్వర్ చంద్ర రాయ్, నితాయ్ రాయ్ చౌదురి, దీపెన్ దేవాన్ అనే ముగ్గురు హిందువులు బంగ్లాదేశ్ పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. ఈ ముగ్గురూ బీఎన్‌పీ నుంచే గెలవడం విశేషం. ఇక ప్రతిపక్షానికే పరిమితమైన జమాతే ఇస్లామీ పార్టీ మొత్తం సీట్లలో ఒకే హిందువును అభ్యర్థిగా నిలిపింది. క్రిష్ణ నంది అనే హిందువు ఖుల్నా-1 స్థానం నుంచి పోటీ చేయగా, బీఎన్‌పీ అభ్యర్థి అమీర్ ఎజాజ్ ఖాన్ చేతిలో ఓడిపోయారు. బంగ్లా ఎన్నికల్లో వివిధ పార్టీలు, స్వతంత్రులు మొత్తం కలిపి 79 మంది పోటీ చేశారు.

# 'హంగ్'లపై రాజకీయం

మొదటి తరువాయి

హంగ్ ఏర్పడిన 36 మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్ల చుట్టూ రాజకీయం నడుస్తోంది. వ్యూహాలు, ప్రతి వ్యూహాలు రచిస్తున్నాయి. అభ్యర్థులతో బేరాసారాలు సాగిస్తున్నాయి. పదవుల పేరిట మచ్చికం చేసుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నాయి. 36 మున్సిపాల్టీల్లో మెజార్టీ మున్సిపాల్టీలను కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా ప్రయత్నం చేస్తోంది. కొన్ని మున్సిపాల్టీలను దక్కించుకునేందుకు బీఆర్‌ఎస్ కూడా తీవ్రంగానే కష్టపడుతోంది. అదేవిధంగా మిగిలిన మూడు కార్పొరేషన్లను తమ ఖాతాల్లో వేసుకునేందుకు కాంగ్రెస్‌పార్టీ గట్టిగానే ప్రయత్నం చేస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 7 మున్సిపాల్టీలను స్పష్టమైన ఆధిక్యతతో దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ హంగ్‌గా ఉన్న మహబూబాబాద్, జనగామ, వర్ధన్నపేట, కేసముద్రం మున్సిపాల్టీలను దక్కించుకోవడానికి పావులు కదుపుతున్నది. ఎక్స్ అఫిషియో ఓట్లతో ఈ మున్సిపాల్టీలను చేజిక్కించుకోవడానికి మంత్రాంగం నడుపుతోంది. మహబూబాబాద్ మున్సిపాల్టీలో కాంగ్రెస్ బలం 13 కాగా బీఆర్‌ఎస్ బలం 11. ఇక్కడ సీపీఐ(ఎం) కాంగ్రెస్‌కు మద్దతునిస్తుండగా, సీపీఐ బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇచ్చే అవకాశం కనిపిస్తుంది. 5గురు ఇండిపెండెంట్లుండగా, ఇందులో ముగ్గురు ఇండిపెండెంట్లు కాంగ్రెస్ శిబిరానికి చేరుకున్నట్టు సమాచారం. దీంతో కాంగ్రెస్ బలం 19కి చేరింది. ఇక్కడ మ్యాజిక్ ఫిగర్ 19 సభ్యుల బలం కాగా, ఇదే వాస్తవమైతే కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ మున్సిపాల్టీని చేజిక్కించుకున్నట్టే. జనగామ మున్సిపాల్టీలో కాంగ్రెస్ 12, బిఆర్‌ఎస్ 13 కౌన్సిలర్లను గెలుచుకుంది. సిపిఐ(ఎం) 1, ఇండిపెండెంట్లు 4గురున్నారు. కాంగ్రెస్ పార్టీకి సిపిఐ (ఎం) మద్దతు వుంది. ఈ రెండు పార్టీలు కలిసే పోటీ చేయడంతో కాంగ్రెస్ బలం ప్రస్తుతం 13 కౌన్సిర్లకు పెరిగింది. ఇక్కడ మ్యాజిక్ ఫిగర్ 16 అంటే కాంగ్రెస్‌కు మరో ముగ్గురు ఇండిపెండెంట్ల మద్దతు అవసరం. జనగామ మున్సిపాల్టీలో బిఆర్‌ఎస్‌కు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా వుండడంతో ఆయన ఓటును




ఇక్కడ వినియోగించుకుంటారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా వుండడంతో ఆయన ఓటు కాంగ్రెస్ బలాన్ని 14కు చేరుస్తుంది. ఇండిపెండెంట్లపైనే కాంగ్రెస్ నేతలు దృష్టి పెట్టారు. తొర్రూరు మున్సిపాల్టీని చేజిక్కించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పెద్దలు దృష్టి సారించినట్లు తెలుస్తుంది. తొర్రూరులో మున్సిపాల్టీలో కాంగ్రెస్ 7, బిఆర్‌ఎస్ 9 మంది కౌన్సిలర్లను గెలుచుకుంది. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఓటుతో ఇక్కడ కాంగ్రెస్ బలం 8కి పెరగనుంది. వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్యను ఇక్కడ ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ఓటు హక్కును వినియోగించుకుంటే కాంగ్రెస్, బిఆర్‌ఎస్ బలం సమానంగా 9కి చేరుతుంది. అప్పుడు టాస్ కీలకంగా మారే అవకాశముంది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌తో పాటు బోధన్, కామారెడ్డి మున్సిపాల్టీల్లో హంగ్ ఏర్పడిన విషయం విధితమే. మేయర్, చైర్మన్ సీట్లు పొందేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ సీట్లు గెలవకపోవడంతో పొత్తులపై చర్చలు సాగుతున్నాయి. అయితే నిజామాబాద్, బోధన్‌లో ఎంఐఎం అత్యధిక స్థానాలు గెలవడంతో కాంగ్రెస్‌కు.. ఎంఐఎంతో జత కట్టడం అనివార్యంగా మారింది. ఈ నేపథ్యంలో మద్దతు కోసం ఎంఐఎం కిటుకు(కండీషన్) పెట్టినట్టు సమాచారం. నిజామాబాద్‌లో కాంగ్రెస్‌కు మద్దతిస్తే.. బోధన్‌లో చైర్మన్ సీటు ఆశిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు చర్చలు సాగుతున్నాయి. అయితే కామారెడ్డిలో పొత్తులపై ఇంకా సమీకరణాలు కొలిక్కి రాలేవు. స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు గెలవగా.. వారికి కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించడంతో ఆ పార్టీ బలం 22కు పెరిగింది. మరో మూడు సీట్ల దూరంలో ఉంది. ఇక్కడ బీజేపీ 16, బీఆర్‌ఎస్ 11 గెలవడంతో బీఆర్‌ఎస్ మద్దతు కీలకమైంది. ఆయా మున్సిపాల్టీల్లో ముందస్తుగా గెలిచిన వారిని క్యాంపులకు తరలించినట్టు సమాచారం. పరిగి చైర్మెన్ పీఠం కోసం అటు బీఆర్‌ఎస్, ఇటు కాంగ్రెస్ పోటీ పడుతున్నాయి. 18 వార్డులలో కాంగ్రెస్ 8, బీఆర్‌ఎస్ 8, ఇద్దరూ ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు సమానంగా కౌన్సిలర్లు రావడంతో స్వతంత్ర అభ్యర్థులు కీలకంగా మారారు. స్వతంత్ర అభ్యర్థుల కోసం ఇరు పార్టీల నాయకులు గొడవపడ్డారు. ఒకటో వార్డుకు చెందిన స్వతంత్ర అభ్యర్థి కురువ అక్కమను బీఆర్‌ఎస్ నాయకులు తీసుకెళ్లగా, మూడో వాడికి చెందిన స్వతంత్ర అభ్యర్థి మూడవత్ హనుమంతు నాయక్‌ను కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లారు. దీంతో చైర్మెన్ పీఠం ఎవరికి దక్కుతుందోనని ఉత్కంఠ మొదలైంది. ఎక్స్‌అఫిషియో సభ్యులు కీలకం అవుతారు. మొయినాబాద్‌లో 26 వార్డులకుగాను కాంగ్రెస్ 10, బీఆర్‌ఎస్ 7, బీజేపీ 4, ఇతరులు 5 మంది గెలిచారు. ఇక్కడ ఆయా పార్టీలు తమ అభ్యర్థులను క్యాంప్‌లకు తరలించారు. కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర అభ్యర్థుల సహకారంతో చైర్మెన్ పీఠం కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. పలువురి స్వతంత్ర అభ్యర్థులతో ఓ మాజీ ఎంపీ మాట్లాడి.. వారిని క్యాంపునకు తరలించారు. ఆమనగల్‌లో మొత్తం 15 స్థానాల్లో బీఆర్‌ఎస్ 8, బీజేపీ 6, కాంగ్రెస్ ఒకటి గెలిచింది. అయితే ఇక్కడ బీఆర్‌ఎస్‌కు చైర్మెన్ పీఠం దక్కకుండా.. బీజేపీ, కాంగ్రెస్ కలిసి ఎక్స్‌ఆఫీషియో ఓట్లతో చైర్మెన్ పీఠం కైవసం చేసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# దేశ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం

## బంగ్లా కాబోయే ప్రధాని తారిఖ్ రెహ్మాన్



**ఢాకా, -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
తమ దేశ పౌరుల ప్రయోజనాలే తమ తొలి ప్రాధాన్యం అని బీఎన్‌పీ చీఫ్, బంగ్లాదేశ్ కాబోయే ప్రధాని తారిఖ్ రెహ్మాన్ శనివారం స్పష్టం చేశారు. భారత దేశంలో సంబంధాలు సహా 'ప్రజలే ముందు' అనే సూత్రం ద్వారా తమ విదేశాంగ విధానం మార్గదర్శనం చేస్తుందని అన్నారు. పార్లమెంట్‌కు జరిగిన సాధారణ ఎన్నికల్లో బీఎన్‌పీ ఘన విజయం అనంతరం తొలిసారిగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 'మొదట మా దేశ ప్రయోజనాలే ముఖ్యం. అవే మా విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయి' అని అన్నారు. ఈ సందర్భంగా జాతి అంతా ఐక్యంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం కోసం త్యాగం చేసిన వారికి తన విజయం అంకితమని ఆయన ప్రకటించారు. 'సురక్షితమైన మానవీయ బంగ్లాదేశ్ నిర్మాణం కోసం మేం అందరి సహకారం కోరుతున్నాం. జాతి పునర్ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం అందరి బాధ్యత' అని ఆయన అన్నారు.

# ముంబైలో కూలిన మెట్రో పిల్లర్

## ఒకరి మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు



**ముంబై, -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
ముంబైలో మెట్రో ప్రాజెక్టు పనుల సమయంలో భద్రత సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. శనివారం ములుండ్ (పశ్చిమ)లోని ఎల్‌బిఎస్ రోడ్డులో మెట్రో స్తంభంపై నిర్మాణంలో ఉన్న పిట్ట గోడలోని కొంత భాగం కదులుతున్న ఆటోరిక్షాపై కూలింది. ఈ ఘటనలో ఒకరు చనిపోగా, ముగ్గురు గాయపడ్డారు. మెట్రో వంతెన నిర్మాణంలో 100 శాతం నిర్లక్ష్యం జరిగిందని, ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముంబై మేయర్ రీతు తావ్డే హెచ్చరించారు. ఘటనా స్థలాన్ని మేయర్ సందర్శించారు. ఈ ఘటనలో ఆటో రిక్షా పూర్తిగా ధ్వంసం కాగా మరో రెండు, మూడు ఆటోలు, ఒక కారు కూడా ధ్వంసమయ్యాయి.

# సీ-130జే విమానంలో మోదీ ప్రయాణం..

## అస్సాంలో నిర్మించిన ఈఎల్‌ఎఫ్‌పై ల్యాండింగ్.. వీడియో



**న్యూఢిల్లీ: -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
అస్సాంలోని దిబ్రుఘర్‌లో నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీని ప్రధాని మోదీ ప్రారంభించారు. అయితే ఆయన ఇవాళ సైనిక దళాలకు చెందిన సీ-130జే విమానంలో ప్రయాణించారు. ఆ భారీ విమానంలో వెళ్లిన ఆయన ఈఎల్‌ఎఫ్‌పై ల్యాండ్ అయ్యారు. దిబ్రుఘర్‌లోని మోరాన్ బైపాస్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీని నిర్మించారు. ఈశాన్య భారతంలో ఈఎల్‌ఎఫ్‌ను నిర్మించడం ఇదే మొదటిసారి. అక్కడ జరిగిన వైమానిక దళ విన్యాసాలను ప్రధాని మోదీ వీక్షించారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్‌తో పాటు రెస్క్యూ , రిలీఫ్ ఆపరేషన్స్‌కు ఈఎల్‌ఎఫ్ కీలకం అవుతుందని ప్రధాని మోదీ తన ఎక్స్ పోస్టులో వెల్లడించారు. ఈఎల్‌ఎఫ్ వద్ద సుమారు 40 నిమిషాల పాటు సైనిక విన్యాసాలను ఏర్పాటు చేశారు. వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు, ట్రాన్స్‌పోర్టు విమానాలు, హెలికాప్టర్లు ఆ ప్రదర్శనలో పాల్గొన్నాయి. సైనిక విన్యాసాల్లో భాగంగా ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ నుంచి భారతీయ వైమానిక దళానికి చెందిన సుఖోయ్-30ఎంకేఐ, రఫేల్ యుద్ధ విమానాలు ఎగిరాయి. ఈ కార్యక్రమంలో ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ కూడా పాల్గొన్నారు.

## వింటర్ ఒలింపిక్స్‌లో వింత కష్టం..

మొదటి తరువాయి

ఖాళీ అయిపోయింది. సుమారు 90 దేశాల నుంచి వచ్చిన 2900 మంది అథ్లెట్లు ఈ క్రీడా గ్రామంలో ఉంటున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో లక్షల సంఖ్యలో పంపిణీ చేసినా రాని ఇబ్బంది, ఇక్కడ మాత్రం కేవలం మూడు రోజుల్లోనే ఎదురైంది. బయట మైనస్ డిగ్రీల చలి ఉండటంతో, అథ్లెట్లు 'వేడి' కోసం ఇండోర్ యాక్టివిటీస్‌పై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారని సోషల్ మీడియాలో నెటిజన్లు చమత్కరిస్తున్నారు. మరోవైపు స్టాక్ అయిపోవడంతో ఇప్పుడు హుటాహుటిన కొత్త స్టాక్ తెప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. గతంలో జరిగిన వేసవి ఒలింపిక్స్‌లో అంచనాలకు తగ్గట్టుగా ఏర్పాట్లు ఉండేవి. కానీ వింటర్ ఒలింపిక్స్‌లో మాత్రం అథ్లెట్ల ఉత్సాహం నిర్వాహకుల అంచనాలను మించిపోయింది. "మంచు కంటే ముందే స్టాక్ ఫ్రీజ్ అయిపోయింది" అంటూ క్రీడా వర్గాల్లో జోకులు పేలుతున్నాయి.

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

మొదటి తరువాయి

గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఈ-ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

## క్యాన్సర్ రోగులకు భారీ ఊరట

మొదటి తరువాయి

వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. క్యాన్సర్ చికిత్స కోసం రోగులు నెలల తరబడి ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు కీమోథెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణించడం శారీరకంగా, ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం, బస, ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో, వారికి సహాయకులు తోడుగా వెళ్లాల్సి రావడం అదనపు భారం. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఈ డే కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఈ కేంద్రాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి లోటుపాట్లపై అధ్యయనం చేసింది. క్యాన్సర్ కేసుల సంఖ్య, రోగుల భారం, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లాల్లోని వైద్యులు, నర్సులకు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాల్లో 4 నుంచి 6 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ మందుల మోతాదు, దుష్ప్రభావాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల ఎదుర్కోవడం, మందుల భద్రత వంటి అంశాల్లో వారికి శిక్షణనిచ్చారు. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన కీమోథెరపీ మందులను ఉచితంగా అందించనున్నారు. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు అధికంగా ఉండే నేపథ్యంలో ఈ నిర్ణయం రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం సరఫరా వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది.

## దేశంలోనే తొలి 'అండర్‌వాటర్ రోడ్ కం రైల్ టన్నెల్'

మొదటి తరువాయి

రవాణా ఖర్చులు తగ్గడం, వేగవంతమవడం, సామాజిక-ఆర్థిక ప్రగతికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుంది. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, ఇతర ఈశాన్య రాష్ట్రాలకు మేలు జరుగుతుంది. ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) మోడల్‌లో దీన్ని నిర్మిస్తారు. ఇది ఎన్‌హెచ్15, ఎన్‌హెచ్ 715 మధ్య 33.7 కిలోమీటర్ల మేర ఉండనుంది. ఈ ప్రాజెక్టు నాలుగు ప్రధాన రైల్వే స్టేషన్లను, అలాగే రెండు ప్రధాన ఎయిర్‌పోర్టులను, రెండు జల రవాణా మార్గాలను కలుపుతుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా సగటున ఒక వ్యక్తికి 80 లక్షల రోజులపాటు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి దొరుకుతుంది. ఈ ప్రాంతాల పరిధిలో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు పుంజుకునేందుకు దోహదపడుతుంది. దీనిలో రెండు వేర్వేరు టన్నెల్స్ ఉంటాయి. ఒకటి రోడ్డు రవాణా కోసం. ఇంకోటి రైళ్ల కోసం. మొత్తం నాలుగు లేన్లుగా నిర్మాణం చేపడతారు. అలాగే దీని నిర్మాణం పూర్తైతే గోపూర్-నుమాలిఘడ్ మధ్య రవాణాకు దూరం 240 కిలోమీటర్ల నుంచి 34 కిలోమీటర్లకు తగ్గుతుంది. అంటే.. ఆరు గంటల ప్రయాణానికి 20 నిమిషాలే పడుతుంది.

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

మొదటి తరువాయి

కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి- ట్రిమ్బక్ -- పాల్ఘర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్ 142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్రాలకు రుణసాయం చేయాలని నిర్ణయించింది. స్టార్టప్ ఇండియా ఫండ్ 2.0 కి 10 వేల కోట్ల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 13.3 లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపింది. 2024 లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 1,89,601 కోట్లతో 49 రైల్వే ప్రాజెక్టులకు , రూ. 2,48,053 కోట్లతో 24 జాతీయ రహదారుల ప్రాజెక్టులును కేంద్రం చేపట్టింది. అలాగే రూ. 1,15,406 కోట్లతో 9 మెట్రో ప్రాజెక్టులు, రూ. 7,339 కోట్లతో నాలుగు నూతన ఎయిర్పోర్టుల నిర్మాణానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది.రూ. 1,45,945 కోట్లతో పోర్టు నిర్మాణానికి, రూ. 6,811 కోట్లతో రెండు రోప్ వే ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం చేపట్టింది. అలాగే 3 హైడ్రో ప్రాజెక్టులకు గాను బడ్జెట్‌లో రూ. 28,432 కోట్ల నిధులను కేటాయించింది. అంతేకాకుండా రూ. 28,602 కోట్లతో 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు అమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజనకు కింద రూ. 5,36,137 కోట్లు కేటాయింపు చేసింది.

# ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

మొదటి తరువాయి



పుల్వామా ఉగ్ర దాడిలో ప్రాణాలు అర్పించిన సైనికులకు నివాళులు అర్పిస్తున్నాను. కాంగ్రెస్ పాలనలో, పాకిస్థాన్ ఉగ్రవాదులు ప్రతిరోజూ మన సైనికులపై దాడి చేసేవారు. దీనిపై దేశ ప్రధానమంత్రి, హోంమంత్రి లేదా రక్షణ మంత్రి నుంచి ఎటువంటి స్పందన ఉండేది కాదు. కానీ పుల్వామా దాడికి ప్రతీకారంగా మోదీ ప్రభుత్వం వైమానిక దాడులు చేసింది. పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించి, ఉగ్రవాద స్థావరాలను మట్టికరిపించింది. ప్రధాని మోదీ హయాంలో మొదట సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చిందని అన్నారు. మరోవైపు, పుదుచ్చేరిలోని బీజేపీ బహిరంగ సభలో పాల్గొన్న అమిత్? షా ఆ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు రావడానికి రెండు లక్ష్యాలు ఉన్నాయని? షా పేర్కొన్నారు. అందులో మొదటిది మోదీ, రంగ స్వామి నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచడానికని, రెండోది అవినీతి శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న UPA - INDI కూటమిల ముసుగును బయటపెట్టడానికని షా వ్యాఖ్యానించారు. ఐదు సంవత్సరాల క్రితం, పుదుచ్చేరి ప్రజలు ప్రధాని మోదీ, రంగస్వామి నాయకత్వంలో ఇక్కడ ఎన్?డీఏ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. భారత్?ను సుసంపన్నంగా, సురక్షితంగా మార్చడానికి ప్రధాని మోదీ కృషి చేశారు. పుదుచ్చేరి ప్రజలు ఎన్?డీఏ, బీజేపీ, రంగస్వామి, ప్రధాని మోదీపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, పుదుచ్చేరి ప్రజలు 44% ఓట్లను గెలుచుకుంది. కానీ ఈసారి బీజేపీ, ఎఐఎన్?ఆర్?సీ, ఎఐఎడీఎంకే కూటమి 60% ఓట్లతో సీట్లను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పుదుచ్చేరిలో ఎన్?డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానంగా మూడు పనులు చేసింది. అందులో మొదటిది అవినీతిని అంతం చేయడం, రెండోది పుదుచ్చేరిని స్వయంప్రతిపత్తి కలిగిన కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం, మూడోది పుదుచ్చేరికి రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడం వంటి పనులు చేసింది." అని అమిత్? షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, 2019 ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. జవాన్ల ప్రాణ త్యాగాన్ని భారత్ ఎన్నటికీ మరిచిపోదన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టే మన భద్రతా దళాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద శత్రువని, దానిని పూర్తిగా నిర్మూలించేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ పేర్కొన్నారు.

## ఏ కూటమిలోనూ టీవీకే చేరదు: విజయ్



**న్యూఢిల్లీ, -14 ఫిబ్రవరి(మహాప్రభ).** రానున్న తమిళనాడు ఎన్నికల్లో రెండు ప్రధాన జాతీయ కూటములతో పొత్తు పెట్టుకోబోమని, స్వతంత్రంగానే ఎన్నికల్లో పోటీ చేస్తామని తమిళగ వెట్ర కళగం(టీవీకే) అధినేత, సినీనటుడు విజయ్ ప్రకటించారు. తమ పార్టీ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ శక్తిగా అవతరిస్తుందని, సంప్రదాయ పార్టీలైన రెండు వ్యతిరేక పక్షాలకు ప్రత్యామ్నాయంగా ఆవిర్భవిస్తుందని ఆయన చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ముందు లేదా తర్వాత ఇండియా కూటమిలో కాని ఎన్‌డీఏలో కాని టీవీకే చేరబోదని ఇండియా టుడే టీవీకి ఆయన చెప్పారు.

## కశ్మీర్ సరిహద్దుల్లో హెరాయిన్ కలకలం


### రూ.40 కోట్ల డ్రగ్స్ జార విడిచిన డ్రోన్!



**న్యూఢిల్లీ:-14 ఫిబ్రవరి(మహాప్రభ).** భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఆర్ఎస్ పురా సెక్టార్ ప్రాంతంలో రూ.40 కోట్లకు పైగా విలువైన 6.5 కిలోల హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన డ్రోన్ వీటిని జారవిడిచినట్టు అనుమానిస్తున్నారు. శుక్రవారం రాత్రి అనుమానిత డ్రోన్ కదలికలను స్థానికులు గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు బీఎస్ఎఫ్ దళాలతో కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు చేశారు. కాగా, కథువా జిల్లాలో హెరాయిన్‌ను అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరు అరెస్టయ్యారు. వీరికి పాకిస్థాన్‌లోని స్మగ్లర్లతో సంబంధాలు ఉన్నట్టు గుర్తించారు.

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

మొదటి తరువాయి




ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అసోంలో హింస, వేర్పాటువాదం ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలో ఎన్?డీఏ సర్కార్ శాంతి, శ్రేయస్సు, వేగవంతమైన అభివృద్ధి అనే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఒకప్పుడు బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన అసోంలో ఇప్పుడు శాంతి నెలకొందన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందని మోదీ మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తుందని అన్నారు. అసోంలో మౌలిక సదుపాయాల పెంపుదలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్ భారత్‌ను ఒక దేశంగా పరిగణించడానికి కూడా నిరాకరిస్తుందని, భారతమాత పట్ల కనీస గౌరవం కూడా చూపదని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తగా ఉండటం తన జీవితంలోని గొప్ప గౌరవం అన్నారు. "2014 నాటికి దేశంలో కేవలం 6 ఎయిమ్స్‌లు మాత్రమే ఉన్నాయి. ఆ ఏడాదే దేశానికి సేవ చేసే అవకాశాన్ని ప్రజలు నాకు ఇచ్చారు. ఆ తర్వాత కాలంలో ఎయిమ్స్‌ల సంఖ్య భారీగా పెరిగింది. బీజేపీ సర్కార్ గువాహటిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. నిన్ననే 'పీఎం-రాహత్' పథకానికి ఆమోదం తెలిపాం. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా, ఎవరైనా ప్రమాదంలో గాయపడితే కేంద్ర ప్రభుత్వం రూ. 1.5 లక్షల వరకు ఉచిత చికిత్సను అందిస్తుంది. గత 11 ఏళ్లలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అసోంకు కేంద్ర ప్రభుత్వం రూ. 5.5 లక్షల కోట్లకు పైగా నిధులను కేటాయించింది. ఈశాన్య ప్రాంతాల కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాం. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండదేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

## కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే

మొదటి తరువాయి

దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

## 16న ఏపీకి వస్తున్న బిల్‌గేట్స్

మొదటి తరువాయి

ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది. బిల్ / మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకం ద్వారా గ్రామీణ ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, మాతా శిశు సంరక్షణ వంటి అంశాల్లో పురోగతి సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, సంజీవని పథకం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2025లో ప్రవేశపెట్టిన టెక్నాలజీ ఆధారిత ప్రజా ఆరోగ్య కార్యక్రమం. ఇది రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'గా మార్చడం, ప్రతి పౌరుడికీ డిజిటల్ హెల్త్ రికార్డులు, ముందస్తు రోగ నిర్ధారణ, ఉచిత, సులభ వైద్య సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ హెల్త్ రికార్డులు: సంజీవని పథకం కింద ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్/డిజిటల్ హెల్త్ కార్డ్ ఇస్తారు. ఇందులో వైద్య పరీక్షలు, చికిత్స చరిత్ర, ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, వ్యాక్సినేషన్ రికార్డులు స్టోర్ అవుతాయి. మొబైల్ ఫోన్ ద్వారా డాక్టర్ అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవచ్చు. క్యాష్‌లెస్, పేపర్‌లెస్ మాత్రమే కాకుండా తక్షణ సాయం అందుతుంది. ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స (యూనివర్సల్ హెల్త్ కవరేజ్). అవసరమైతే ట్రస్ట్ ద్వారా అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ కోసం రూ.25 లక్షల వరకు సాయం అందించనున్నారు. ముందుగానే రోగాలను గుర్తించడం. ఉదాహరణకు 30 ఏళ్లు దాటిన వారికి, హై-రిస్క్ కేసులకు స్క్రీనింగ్. రాష్ట్రవ్యాప్తంగా 72.73 లక్షల మందికి 42 రకాల వైద్య పరీక్షలు (రక్త పరీక్షలు, డయాబెటిస్, , గుండె సంబంధిత వంటివి) చేస్తారు.


## సంపాదకీయం

# తొలిదశ నపార్లమెంట్ సమావేశాలు ముగింపు



పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావ-నకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

# నేటి నుంచి మహాశివరాత్రి జాతర ఉత్సవాలు ప్రారంభం.





### భారీగా తరలిరానున్న భక్తులు కళకళలాడుతున్న ఏడుపాయల

**మెదక్ జిల్లా -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీఏడుపాయల వనదుర్గామాత క్షేత్రంలో నేటి నుండి ఫిబ్రవరి15(ఆదివారం నుండి మంగళవారం)17వరకు జరుగనున్న జానపదుల జాతరకు సంస్కృతికి అద్దంపట్టే ఏడుపాయల మహాజాతర ఉత్సవాలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో జరుగనున్న మహాజాతరకు రాష్ట్ర,రాష్ట్రేతర ప్రాంతాలైన కర్ణాటక,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో తరలి వస్తుంటారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు.ఈఉత్సవాల్లో పాల్గొనేందుకు లక్షల్లో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాల్గొని వెళ్తుంటారు. మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్ద ఎత్తున జాతర కొనసాగనుంది. మహాశివరాత్రి పురస్కరించుకొని పెద్ద ఎత్తున జాతర కొనసాగనుంది. ఉత్సవాల్లో సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు.అందుకనుగుణంగా జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది.
శ్రీ వేదవ్యాస వశిష్ట వాల్మీకి మహర్షుల నివాసయోగ్యమైన నైమిశారణ్యం పోలిన గొప్ప దండకారణ్యం, ద్వాపరయుగంలో అర్జునుడి కుమారుడైన పరీక్షిత్తు మహారాజు అక్కడికి వెళ్లగా తపస్సు ధాన్యంలో నిమగ్నమైన ఒక ముని కనబడ్డాడు.పరీక్షితు మహారాజు దాహం తీర్చమని ఆమునిని కోరిన కఠోర తపస్సులో ఉన్న ఆముని గమనించకపోవడంతో కింద చనిపోయి పడి ఉన్న పాము మృత కళేబరాన్ని ఆముని మెడలో వేసి తన రాజ్యానికి తిరిగి వెళ్ళిపోయాడు. కొంతసేపటికి విషయం గమనించిన ముని కుమారుడు తన తండ్రి మెడలో చనిపోయి ఉన్న సర్పాన్ని గమనించి ఈ తుంటరి పని చేసిన వారు సర్పం కాటుతోనే మరణించు గాక అని శపిస్తాడు.ఆ శాపం వల్ల పరీక్షితు మహారాజు సర్పం కాటుతో మరణిస్తాడు. అనంతరం కొంతకాలానికి పరీక్షిత్తు మహారాజు కుమారుడు జనమేజయుడు తన తండ్రిని చంపిన సర్పంలపై పగ తీర్చుకోవడానికి సర్పయాగం ఇక్కడే చేశాడు. సర్పజాతి పితామహుడైన వాసుకి కోరిక మేరకు వనదుర్గామాత స్వయంబుగా వెలిసిన మంజీరా నదిని అమ్మవారి పాదాలతో సృషించగా ఏడుపాయలుగా చీలియాగం నుండి వచ్చే అగ్నిజ్వాలలను చల్లార్చి సర్పజాతి నాశనం కాకుండా కాపాడిందని పురాణాలు చెపుతున్నాయి. అందుకే ఏడుపాయలకు ఇంతటి ప్రశస్థి లభించింది.

**కళకళలాడుతున్న ఏడుపాయల ప్రాంతం**
మూడు రోజుల పాటు జరుగనున్న ఏడుపాయల వనదుర్గా మాత జాతర ఉత్సవాలను దృష్టిలో పెటుకొని దుర్గామాత ఆలయాన్ని వివిధ రకాల రంగులతో అలంకరించారు. దీనికి తోడు రాజగోపురం నూతన రంగులతో అలంకరించారు. అంతేకాకుండా ఆలయం చుట్టూ రంగురంగుల విద్యుత్ దీపాలను సైతం అలంకరిస్తున్నారు.రాత్రిపూట ఆలయం మిరుమిట్లు గొలిపెందుకు లేజర్ లైట్లను సైతం ఏర్పాటు చేస్తున్నారు. రాత్రి పుట కొన్ని కిలోమీటర్ల మేర ఈ లైట్ల కాంతులతో ఏడుపాయల ఆలయం తలతళలాడ నుంది.భక్తులను

**ఆకట్టుకునేలా స్వాగత తోరణాలు**
జాతర ఉత్సవాలను పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు నాగ్సాన్పల్లి వైపు గల ఏడుపాయల కమాన్, పోతంశెట్టిపల్లి వైపు గల రెండువ బ్రిడ్జి వైపు ఏర్పాటు చేసిన విద్యుత్ స్వాగత తోరణాలు.దేవతామూర్తుల కటవుట్లు,మిరుమిట్లు గొలుపుతూ ఆకర్షించేలా దర్శనమిస్తున్నాయి.

**,దర్శనానికి క్యూలైన్ల ఏర్పాటు**
అమ్మవారి సన్నిధిలో మూడు రోజుల పాటు జరుగనున్న జాతరకు తెలంగాణ కర్ణాటక, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రానందున ఆలయం వద్ద తొక్కిసలాట జరగకుండా పకడ్బందీ క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు.రాజగోపురం నుండి ఆలయం వరకు ప్రత్యేకంగా బారికేడ్లు ఏర్పాటు చేయడమే కాకుండా వీఐపీల కోసం సైతం క్యూలైన్ ఏర్పాటు చేశారు.అంతేకాకుండా భక్తులకు ఎండతగలకుండా ప్రత్యేక షామియానాలు, చలువ పందిర్లను ఏర్పాటు చేశారు.అంతేకాకుండా మంజీరా నది తీర ప్రాంతంలో భక్తులు ప్రమాదాల బారిన పడకుండా సైతం బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఏడుపాయలలోని చెక్ డ్యాం వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు గుమికూడే అవకాశం ఉన్నందున అక్కడ కూడా పెద్ద ఎత్తున బారికేడ్లను ఏర్పాటు చేశారు.

**భక్తుల సౌకార్యర్థం బస్టాండ్లు ఏర్పాటు**
నాగ్సాన్‌పల్లి వైపు,కొల్చారం వైపు నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్టాండ్లను సైతం ఏర్పాటుచేశారు నాగ్సాన్‌పల్లి వైపు నుంచి వచ్చే ప్రైవేట్ వాహనాలను నిలుపుదల చేయడానికి,చల్మెలకుంట వద్ద పార్కింగ్ స్థలం కేటాయించగా, కొల్చారం వైపు నుంచి వచ్చే భక్తుల కోసం రెండో బ్రిడ్జి మూడవ బ్రిడ్జిల వైపు పార్కింగ్ ఏర్పాటు చేసి వాహనాల నిలుపుదలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టారు.నూతనంగా పోతంశెట్టిపల్లి వైపు నుండి ఏర్పాటు చేసిన సీసీ రోడ్డులో డివైడర్లను ఏర్పాటు చేయడంతో పాటు డివైడర్ మధ్యలో సోలార్ బటర్ ఫ్లయీ విద్యుత్ దీపాలను శాశ్వతంగా ఏర్పాటు చేశారు.

**జాతరలోవెలిసిన దుకాణ సముదాయాలు**
జాతరలో ఇప్పటికే తినుబండారాలు సంబంధించి దుకాణాలు వెలిశాయి.వీటికి తోడు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని పంచడానికి జైయింట్ వీల్లను సైతం ఏర్పాటు చేశారు. ఆలయంలో జరిగే పూజ కార్యక్రమాలు భక్తులు తిలకించడానికి ఎక్కడికక్కడ ఎల్ డి స్ర్కీన్లు సైతం ఏర్పాటు చేస్తున్నారు.

**సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల**
ఏడుపాయలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదుర్కొకుండా సింగూర్ ప్రాజెక్టు నుండి ఘనపూర్ ఆనకట్టకు టీఎంసీల నీటిని సంబంధిత అధికారులు ఘనపూర్ ఆనకట్టకు వదిలారు.దీంతో గురువారం సాయంత్రానికి నీరు చేరడంతో ఘనపూర్ ఆనకట్ట పొంగిపొర్లడంతో జలకళ సంతరించుకుంది.అంతే గాకా చెక్ డ్యామ్ సైతం నిండుకుని నిండుకుండలా కనపడుతోంది. పుణ్యస్నానాలు ఆచరించడానికి విచ్చేసే లక్షలాది మంది భక్తుల స్నానాలాచరించడానికి ఎలాంటి కొదవ లేకుండా చర్యలు తీసుకొనున్నారు. మంజీరా నది పాయలలో నీటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను సైతం సంబంధిత అధికారులు సిద్ధంగా ఉంచడంతో పాటు ప్రమాదస్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

# రాష్ట్రంలో చెలరేగుతున్న మెడికల్ మాఫియా

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా




**ఫిబ్రవరి 14 (సూళ్లూరుపేట) మహాప్రభ ప్రతినిధి.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేట్రేగిపోతున్న మెడికల్ మాఫియాను అరికట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నాగేంద్రబాబు సిపిఐ మండల కార్యదర్శి రమణయ్య పట్టణ కార్యదర్శి ఆనంద్ బాబులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అసమర్ధ పాలన వలన వైద్య ఆరోగ్యశాఖ పూర్తిగా నిర్వీర్యమై పోతున్నదని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ ఆస్తులను ప్రైవేటుపరం చేయడానికి పూనుకుంటున్నదని, ఈ చర్యలను ఏమాత్రం సహించబోమని, అదే సందర్భంలో నకిలీ మందులు విచ్చలవిడిగా తయారు అవుతున్నాయని, ఒకటి అర స్పెల్లింగ్ మార్చి ప్రజల జీవితాలతో ఆటలాడుతున్న నకిలీ మందుల కంపెనీలపై చర్యలు శూన్యమని, షాపులపై డ్రగ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ కొరవడుతోందని, వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలను చూస్తూ ఊరుకోమని మెడికల్ మాఫియా పై నకిలీ మందుల దందాలపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆందోళనలు ఉధృతం చేస్తామని అవసరమైన నేపథ్యంలో ప్రత్యక్ష దాడులకు సైతం వెనకాడబోమన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బాలు ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు అశోక్ శ్రీహరి చెల్లయ్య కోటయ్య ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# అల్విన్ కాలనీ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

**కూకట్పల్లి -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ జరిగిన మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. ముఖ్యమంత్రి అభివృద్ధి మరియు



సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో ఈ విజయంతో అందరికి తెలిసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నా అని అన్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ మరియు అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషిచేసి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో గోపాల్, శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, అగ్రవాసు, దాతి రమేష్, నిరంజన్, సూరిబాబు, నవాజ్, లింగం, సుధాకర్, నాగరాజు, మహేష్, ఖలీమ్, సుధాకర్, రవీందర్, హనుమంతు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో రాజకీయ తుఫాన్

**- మున్సిపల్ పీఠంపై బీఆర్ఎస్ కన్నేసిందా?**
**- కాంగ్రెస్ బలహీనతలపై గులాబీ వ్యూహరచన?**
**-కౌన్సిలర్లు ఎవరెవరు టచ్‌లో... పట్టణంలో హాట్ టాపిక్!**

**/షాద్‌నగర్ -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
రాజకీయ వర్గాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని సవాల్ చేసిన వీర్లపల్లి శంకర్ శిబిరానికి ఇప్పుడు కొత్త రాజకీయ సవాళ్లు ఎదురవుతున్నాయనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 15 స్థానాలు సాధించగా, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 11 స్థానాలు దక్కించుకుంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ ఒక సీటు, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి మరో సీటు గెలుచుకున్నారు. మ్యాజిక్ ఫిగర్‌కు అత్యంత సమీపంలో ఆగిపోయిన కాంగ్రెస్‌లో అంతర్గత





పోటీలు పెరుగుతున్నాయన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో, కాంగ్రెస్‌లోని బలహీనతలను అంచనా వేసి బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. క్యాంపు రాజకీయాలు మళ్లీ షాద్‌నగర్‌లో తలెత్తాయన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ టచ్‌లో ఉన్నారన్న వార్తలు గులాబీ శిబిరంలో వినిపిస్తున్నాయి. కాంగ్రెస్‌లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం పోటీ తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో, అదే పరిస్థితిని బీఆర్ఎస్ తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోందన్న ప్రచారం కొనసాగుతోంది. అయితే ఈ ప్రచారంలో ఎంతవరకు వాస్తవం ఉందో అధికారికంగా ఎవరూ వెల్లడించలేదు.

పదవి దక్కకపోతే కొందరు నాయకులు భిన్న నిర్ణయాలు తీసుకునే అవకాశముందా? కాంగ్రెస్ శిబిరంలో అంతర్గత అసంతృప్తి పెరుగుతోందా? బీఆర్ఎస్ శిబిరం ఎందుకు ఏర్పాటైంది? అన్న ప్రశ్నలు పట్టణ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. షాద్‌నగర్ మున్సిపల్ రాజకీయాలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి. ఈ పరిణామాలు ఎటు దారి తీస్తాయో వేచి చూడాల్సిందే.

# రామేశ్వరం జాతరకు పటిష్ఠ బందోబస్తు

**-భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి**
**-షాద్‌నగర్ డీసీపీ శిరీష రాఘవేందర్ ఆదేశాలు**

**షాద్‌నగర్ ప్రతినిధి,**
**-14 ఫిబ్రవరి(మహాప్రభ).**
మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రంగారెడ్డి జిల్లాలోని రామేశ్వరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు దర్శనానికి తరలివస్తారని షాద్‌నగర్ జోన్ డీసీపీ శిరీష రాఘవేందర్ తెలిపారు. శనివారం షాద్‌నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు.
**సమావేశంలో డీసీపీ శిరీష మాట్లాడుతూ...**



భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సురక్షితంగా దర్శనం చేసుకోవాలి. దర్శన భాగ్యం అందరికీ కల్పించాలి. ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి. నిరంతర పర్యవేక్షణ, సమన్వయంతో బందోబస్తు చేపట్టాలి"అని ఆదేశాలు జారీ చేశారు. మహా శివరాత్రి ఉత్సవాల్లో భక్తుల రద్దీ భారీగా ఉంటుందని, 100 మంది పోలీసు సిబ్బందితో పాటు అదనపు బలగాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయం పరిసరాల్లో శాంతి భద్రతలు, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మజ్జిగ, మధ్యలో విశ్రాంతి స్థలాలు, మెడికల్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారుఎసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ ప్రణయ్ శివారెడ్డి, ఏసైలు, ఇతర పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. రామేశ్వరం దేవాలయం తెలంగాణలో అత్యంత పవిత్రమైన శైవ క్షేత్రాల్లో ఒకటి. మహా శివరాత్రి రోజు భక్తుల ఆరాధన, జాతర వైభవంతో కనిపిస్తుంది. ఈ సందర్భంగా పోలీసు శాఖ అందించిన భద్రతా ఏర్పాట్లతో భక్తులు నిర్భయంగా దర్శనం చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

## జీవో నం25 సవరించాలంటూ

# తపస్ రాష్ట్ర నాయకుల డిమాండ్

**రంగారెడ్డి, -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
తపస్ రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం ఎల్బీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ జీవో నం: 25ను ప్రభుత్వం సవరించాలని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా చూడాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల





సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, పిఆర్సి మరియు డిఏల మంజూరుకు త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర సంఘటన కార్యదర్శి కానుగంటి హనుమంతరావు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సమాజం ఆలోచించే రోజులు రావాలని, ప్రభుత్వం ప్రకటించే నూతన ఆరోగ్య పథకం ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పూర్తిగా ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా మోర లక్ష్మణ్, జిల్లా మహిళ కన్వీనర్‌గా వనం సుమరంజిత, కోశాధికారిగా దూత కృష్ణతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాద్యులు శ్రీహరి కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, విద్యావతి, యుగంధర్ రెడ్డి, రాజి రెడ్డి, మహేష్ కుమార్, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తపస్ సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివరాత్రికి కర్బూజా కాయ మీద శివలింగం వేసి భక్తుని చాటుకున్న రామకోటి రామరాజు

**శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు**





**దుబ్బాక - ఫిబ్రవరి 14 (మహాప్రభ)**
మహాశివరాత్రి సందర్భంగా శివుని చిత్రాన్ని కర్బూజా కాయ మీద అద్భుతంగా చిత్రించి శనివారం నాడు ఆవిష్కరించి భక్తిని ఆదుకున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తి రత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామ కోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు, ఈ సందర్భంగా మాట్లాడుతూ శివుని అనుగ్రహం లేనిదే చీమైనా కుట్టదన్నారు. శివరాత్రి రోజు ఉపవస దీక్షతో, జాగరనలతో ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రాన్ని పట్టించి మహా శివుని వేడుకుంటారన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎన్నో చిత్రాలు చిత్రించినారు.

## ప్రమాదవశత్తు రైతు మృతి.



**మెదక్ జిల్లా 14,ఫిబ్రవరి (మహాప్రభ)**
పొలం లోని వ్యవసాయ బోరుబావి వద్ద విద్యుత్ వైరు మరమ్మతు చేస్తుండగా షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా హవేలీ ఘనపురం మండలం కూచన్ పల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కుటుంబీకుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కుకుట్ల లచ్చయ్య 52 తన వ్యవసాయ పొలంలోని బోరుబావి వద్దకు వెళ్లాడు గతంలోని అక్కడ విద్యుత్ వైరు కాలిపోయి ఉండడంతో తాత్కాలికంగా బట్టను చుట్టి బోర్ మోటారును నడిపించాడు శనివారం మధ్యాహ్నం విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో అక్కడే ఉన్న లచ్చయ్య ఆ వైర్ను సరిచేస్తుండగా విద్యుత్ సరఫరాయి షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు పొరుగు పొలాల వద్దకు వెళ్లిన వారు లచ్చయ్య అక్కడ పడి ఉండటానికి గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు కుటుంబీకులు అక్కడికి వెళ్లి చూడగా విద్యుత్ వైర్ కు చేయి అంటుకొని ఉండి పొలంలో పడి ఉండడాన్ని గమనించి విద్యుత్ సరఫరా నిలిపివేయించి చూసేలోపే అతను చనిపోయాడు భార్య సాయవ్వ ఫిర్యాదు మేరకు హవేలీ ఘనపురం ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

## ఏడుపాయలలో జాతర బందోబస్తును పరిశీలించిన అదనపు యస్ పి మహేందర్ రెడ్డి.



**మెదక్ జిల్లా-14ఫిబ్రవరి (మహాప్రభ).**
భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తుల రాకపోకలు సజావుగా జరిగేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, క్యూలైన్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణం, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, దర్శన మార్గాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, కంట్రోల్ రూమ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అదేవిధంగా విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, సహనం మరియు బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. భద్రతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల మధ్య సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. పరిశీలన అనంతరం అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఏడుపాయల అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

# బ్లడ్ మాన్ శ్రీనివాసరావుకు అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డు.

**విజయవాడ- ఫిబ్రవరి 14 ( మహాప్రభ )**
సామాజిక సేవలో విశిష్ట పాత్ర పోషిస్తూ ఎన్నోసార్లు రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను కాపాడిన సామాజిక సేవకులు గోపరాజు శ్రీనివాసరావు సేవలను గుర్తించి మదర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మమైన స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డును ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విజయవాడలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు ప్రముఖ సినిమా హీరోయిన్ ఉప్పలపాటి సంధ్య, సినిమా హీరో చంటి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, నిర్మతలు డాక్టర్ ముసా ఆలీ ఖాన్,డాక్టర్ జలీల్, స్వచ్ఛంద సేవకులు బుల్లిబాబు డాక్టర్ బి.దాసు చేతుల మీదుగా అందుకున్నారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరయోధుడు




అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో సమాజ సేవలో ముందుండి పనిచేస్తున్న సేవాభావం కలిగిన వ్యక్తులకు ఈ అవార్డును అందజేస్తున్నామని ఆయన తెలిపారు.
గోపరాజు శ్రీనివాసరావు స్వచ్ఛంద రక్తదానంతో పాటు సమాజంలో సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ అనేకమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సమాజంలో మానవతా విలువలను పెంపొందించడంలో ఇలాంటి సేవకులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో "బ్లడ్ మ్యాన్" గా ప్రసిద్ధి చెందారు. రక్తదానంపై ఆయన చేసిన విశేష సామాజిక సేవకు గుర్తింపుగా ఆయనను ఈ పేరుతో పిలుస్తారు మరియు పలువురు అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేశారు.గోపరాజు శ్రీనివాసరావు 303 సార్లకు పైగా (174 సార్లు మొత్తం రక్తం మరియు 129 సార్లు ప్లేట్‌లెట్స్) రక్తదానం చేసి ఒక అరుదైన మైలురాయిని సాధించారు. ఆయన నిరంతర రక్తదానం, రక్తదానం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేస్తూ, ఇతరులు కూడా ఈ గొప్ప కార్యంలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఆధ్వర్యంలో అవగాహన తరగతులు




**పెద్దపల్లి, -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నిర్వహించిన మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ శిక్షణ తరగతులు మూడవ రోజు ముగిశాయి.శనివారం జరిగిన కార్యక్రమంలో సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ భవాని విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ స్పీకింగ్,గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ అంశాలపై అవగాహన కల్పించారు. పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలి, మాట్లాడే విధానం, గ్రూప్ డిస్కషన్ వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు.మూడు రోజుల శిక్షణలో భాగంగా విద్యార్థులు లాంగ్వేజ్ స్కిల్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్, జాబ్ ఆపర్చునిటీ, స్పీకింగ్ స్కిల్స్ నేర్చుకున్నామని, ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మరియు ట్రైనర్ భవానికి ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపి నైపుణ్యాలను పెంపొందించిన ట్రైనర్ భవానికి కళాశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు విద్యార్థులకు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే. రవీందర్, టాస్క్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కే. కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్‌లో ప్రతిపక్ష హోదాలో బీఆర్ఎస్

**కరీంనగర్, -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాలను గౌరవిస్తూ ప్రజల సమస్యలపై రాజీ పడకుండా ప్రతిపక్షంగా పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్ తెలిపారు.శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్పొరేషన్‌లో బీజేపీ సాధించిన 30 సీట్లలో 11 మంది మాజీ బీఆర్ఎస్ అభ్యర్థులే ఉన్నారని, ఇతర పార్టీల నేతలను చేర్చుకుని గెలవడం బీజేపీకి నైతిక విజయం కాదని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీల్లో బీజేపీ పరాజయం పాలవ్వడం కేంద్ర మంత్రి బండి సంజయ్ వైఫల్యమేనని ఎద్దేవా చేశారు.మేయర్ ప్రమాణ స్వీకారానికి ముందే బండి సంజయ్ ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ అవినీతిని ఆరోపించిన ఆయన, అదే




పార్టీకి చెందిన వారిని బీజేపీలో చేర్చుకోవడంపై సమాధానం చెప్పాలని కోరారు. ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థికి భారీగా ఖర్చు చేశారని, ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు వెల్లడించాలన్నారు.
కాంగ్రెస్--బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థులను లేకుండా చేస్తానని వ్యాఖ్యానించడం అభివృద్ధికి విరుద్ధమని అన్నారు. మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసిన టీటీడీ ఆలయ పనులు ఎందుకు ఆగిపోయాయో చెప్పాలని, నగరానికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, పార్టీ కోసం శ్రమించిన వారికి అండగా ఉంటామని హరి శంకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, రాచకొండ నరేష్, అనుమల్ల ఉమా శంకర్, దూలం సంపత్ గౌడ్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, దుర్గం శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ 13వ డివిజన్ కార్పొరేటర్‌గా తెల్ల లక్ష్మి రమేష్ విజయంతో అంబరాన అంటిన సంబరాలు



**గన్నేరువరం, -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 13వ డివిజన్ కార్పొరేటర్‌గా గన్నేరువరం గ్రామానికి చెందిన తెల్ల లక్ష్మి రమేష్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా గన్నేరువరం గ్రామంలోని ఆమె నివాసం వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు తెల్ల భూమయ్య, లచ్చవ్వలను శాలువా కప్పి సత్కరించారు. విజయోత్సవంగా టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించారు. గ్రామస్తులు కార్పొరేటర్‌గా తెల్ల లక్ష్మి రమేష్ విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు తెల్ల రవీందర్, ఉపాధ్యక్షుడు మచ్చ బాలరాజు, బూర రామకృష్ణ, తెల్ల అంజయ్య, తెల్ల బక్కయ్య, బూర వెంకటేశ్వర్లు, బూర తిరుపతి, తెల్ల బాలయ్య, వేముల నాందేవ్, తెల్ల మహేందర్, తెల్ల అఖిల్, తెల్ల సంజీవ్, బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగినవారిని సమయానికి ఆసుపత్రికి తీసుకువస్తే ప్రాణాలు కాపాడవచ్చు

## నెఫ్రాలజిస్టు రాంచందర్

**పెద్దపల్లి, -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
గడ్డి మందు (పారాకుట్) తాగిన వారిని 4--5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకువస్తే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు రాంచందర్ తెలిపారు.పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ఎండోసల్ఫాన్ మందుకు విరుగుడు ఉండటం వల్ల ఎక్కువ మందిని కాపాడగలిగాం. కానీ గడ్డి మందుకు విరుగుడు లేకపోవడం వల్ల మరణాలు అధికమవుతున్నాయి.




అయితే సరైన సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలను రక్షించవచ్చు అని పేర్కొన్నారు.ఇప్పటి వరకు మెడికవర్‌లో గడ్డి మందు తాగిన 200 మందికి చికిత్స అందించి, 52 మందిని కాపాడగలిగామని తెలిపారు. ప్రత్యేక ఫిల్టర్లు, అధునాతన చికిత్సలతో ఇది సాధ్యమవుతోందని వివరించారు.అలాగే, గడ్డి మందు తాగిన పేషెంట్‌ను తరలించే సమయంలో ఆక్సిజన్ ఇవ్వకూడదు. అది ఊపిరితిత్తుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది అని హెచ్చరించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కిడ్నీ రాళ్ల సమస్యలు అధికంగా ఉన్నాయని, షుగర్, బీపీ ఉన్నవారు నడుం నొప్పిగా భావించి పేయిన్‌కిల్లర్స్ వాడటం వల్ల కిడ్నీలు దెబ్బతింటున్నాయని తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ సమస్యల నుంచి బయటపడవచ్చని సూచించారు.ఈ సమావేశంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, జనరల్ ఫిజీషియన్ నాగరాజు, క్రిటికల్‌కేర్ నిపుణులు ఉపేందర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, బొంగోని హరీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాథమాటిక్స్ విభాగంలో ఆర్. సుహాసినికి అరుదైన గౌరవం



**హుస్నాబాద్ -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
గీతం విశ్వవిద్యాలయం మాథమాటిక్స్ విభాగంలో ఆర్. సుహాసిని తన పిహెచ్.డి. పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నానోపార్టికల్స్‌తో కూడిన సాగే షీట్‌పై మాగ్నెటోహైడ్రోడైనమిక్ మైక్రోపోలార్ ద్రవ ప్రవాహం పై సంఖ్యా అధ్యయనం అనే అంశంపై అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్. శ్రీనివాస్ రాజు పర్యవేక్షణలో ఆమె పరిశోధన సాగింది. న్యూటనియన్ కాని ద్రవ గతీశాస్త్రం, వేడి, ద్రవ్యరాశి బదిలీ అంశాల అధ్యయనానికి ఈ పరిశోధన గణనీయమైన తోడ్పాటు అందిస్తుందని పర్యవేక్షకుడు పేర్కొన్నారు. సుహాసిని పట్టుదల, కృషి, శాస్త్రీయ దృష్టి ఈ విజయానికి మూలమని ఆయన అభినందించారు.సిద్దిపేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మాథమాటిక్స్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న సుహాసిని ఉద్యోగ బాధ్యతలతో పాటు పరిశోధనను సమానంగా కొనసాగించడం విశేషమని కళాశాల ప్రిన్సిపాల్ వి. సునీత అన్నారు. ఆమె విజయం విద్యారంగానికే గర్వకారణమని పేర్కొన్నారు.ఈ ప్రయాణంలో భర్త ఎం. సిద్ధిరమేశ్వర్ నిరంతర ప్రోత్సాహం, మానసిక బలం అందించారని కుటుంబ సభ్యులు తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఏ. దీప్తి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఘనంగా అభినందించారు.

# పదవీ విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగికి సన్మానం

**రాయికల్ -14 ఫిబ్రవరి(మహాప్రభ).**
రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన అనుపురం నాగేశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలంగా సేవలందించి ఇటీవలే ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా శనివారం ఇటిక్యాల గ్రామపంచాయతీ పాలకవర్గం,గ్రామస్తుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్



మాట్లాడుతూ. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని,వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖమైయంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్నలింభాద్రి గౌడ్, వార్డు సభ్యులు నిగ భూమేష్, నేతుల రాజేందర్ , నాయకులు కొక్కెర రాజారెడ్డి, కుంట జలపతి రెడ్డి, చంద్రకంటి రవీందర్, మహేష్, అంజయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## రూపాయి నాణెం తయారీకి ఎంత ఖర్చు అవుతుందో తెలుసా..?

### దాని ధర కంటే ఎక్కువ.. ఎంతంటే..




మన దేశంలో రూ.1, రూ.2, రూ.5. రూ.10, రూ.20 కాయిన్స్ ప్రస్తుతం చలామణిలో ఉన్న విషయం తెలిసిందే. గతంలో పైసల నాణెలు కూడా ఉండగా.. ఇప్పుడు అవి చలామణిలో ఉండటం లేదు. కానీ రూపాయి మనందరం వాడుతూ ఉంటాం. కిరాణా షాపులో వస్తువుల కొనుగొలు లేదా బస్సులో టికెట్ కోసం రూపాయి యూజ్ చేస్తూ ఉంటాం. అయితే రూపాయి తయారు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో మీకు తెలిస్తే ఆశ్చర్యపోతారు ఒక్క రూపాయి కాయిన్ తయారు చేయడానికి దాని విలువ కంటే ఎక్కువ ఖర్చవుతుంది. అవును.. మీరు విన్నది నిజమే. ఒక్క రూపాయి కాయిన్ ముద్రణకు రూ.1.11 ఖర్చవుతుంది. అంటే ప్రభుత్వానికి అదనంగా రూ.1పై 11 పైసలు ఎక్కువ భరిస్తుంది. అయినా ప్రభుత్వం ఆ నాణేలను తయారుచేయడం వెనుక ఒక కారణం ఉంది.కరెన్సీ నోటు 5 ఏళ్లు మాత్రమే బాగుంటుంది. ఆ తర్వాత చినిగిపోయే అవకాశముంటుంది. కానీ కాయిన్ 100 ఏళ్ల వరకు చెక్కు చెదరదు. ఒకవేళ కాయిన్స్ పాడైపోయినా లోహాన్ని కలిగింది కొత్త నాణెలను తయారుచేయవచ్చు. అందుకే నష్టమైనా కాయిన్స్‌ను తయారుచేస్తున్నారు.ఇక చిల్లల సమస్య రాకుండా ఉండటానికి కూడా రూ.1 కాయిన్‌ను తయారుచేస్తున్నారు. రూ.5 నాణెం తయారీకి రూ.3.69 పైసలు, రూ.10 నాణెంకు రూ.5.54 పైసలు ఖర్చు చేస్తున్నారు. ఇక కరెన్సీ నోట్ల తయారీ విషయానికొస్తే.. రూ.10 నోటుకు 96 పైసలు, రూ.100 నోటుకు రూ.1.77 పైసలు, రూ.500 నోటుకు రూ.2.29 పైసల ఖర్చవుతుంది.భారత ప్రభుత్వ మెంట్‌లలో కరెన్సీని తయారుచేస్తారు. హైదరాబాద్, ముంబై, కోల్‌కత్తా, నోయిడాలో ఈ మింట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఫెర్రిటిక్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో నాణెలను తయారుచేస్తున్నారు. రూపాయి నాణెం తయారీకి అదనపు ఖర్చు అవుతున్నప్పటికీ.. మిగతా నాణెల తయారీలో ఆ నష్టం భర్తీ అవుతుంది

## భారీగా తగ్గిన వెండి ధర.. మరి బంగారం గురించి తెలిస్తే షాకవుతారు!

భారీగా దిగి వచ్చిన బంగారం ధరలు ఒక్కసారిగా మళ్లీ షాకిచ్చాయి. శనివారం భారీగా ఎగబాకింది. ఇప్పటికే రికార్డు స్థాయిలో దూసుకుపోగా, గత రెండు రోజుల నుంచి దిగి వస్తోందికానీ ఉన్నట్టుండి శనివారం మాత్రం భారీగా ఎగబాకింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 1970 రూపాయలు పెరిగింది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై ఏకంగా 1800 వరకు పెరిగింది.పెరిగిన తర్వాత 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,57,750 ఉంది. అంతకు ముందు దీని ధర రూ.1,55,780 ఉండేది.ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర పెరిగిన తర్వాత రూ.1,44,600 వద్ద ట్రేడవుతోంది. అదే అంతకు ముందు ధర అంటే పెరగకముందు రూ.1,42,800 వద్ద ఉండేది.ఇక వెండి విషయానికొస్తే.. బంగారం ధర పెరిగితే వెండి మాత్రం భారీగా తగ్గుముఖం పట్టింది. పరుగులు పెడుతున్న వెండి రెండు రోజుల నుంచి




భారీగా దిగి వస్తోంది. నిన్న ఒక్కసారిగా రూ.15,000 దిగి రాగా, ప్రస్తుతం 5000 రూపాయల వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం తగ్గిన తర్వాత వెండి ధర కిలోకు రూ.2,75,000 వద్ద ట్రేడవుతోంది.

## భారీగా నష్టపోతున్న ఐటీ షేర్లు..

### తీవ్ర ఒత్తిడిలో దేశీయ సూచీలు..

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో ఐటీ రంగం తీవ్ర పోటీ ఎదుర్కొంటుందంటూ విడుదలైన రిపోర్ట్ ప్రతికూలంగా మారింది. ఈ రిపోర్ట్‌తో ఐటీ సెక్టార్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఐటీ రంగంలోని హెవీ వెయిట్ షేర్లలో అమ్మకాలు ఓవరాల్‌గా స్టాక్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాల్లో కదలాడుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ కూడా భారీ నష్టాల్లో ఉందిగత సెషన్ ముగింపు (83,674)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం దాదాపు 700 పాయింట్ల నష్టంతో




మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు వెళ్లింది. ఏ దశలోనూ లాభాల్లోకి రాలేదు. ఐటీ సెక్టర్ ఒక శాతానికి పైగా నష్టపోయింది. ప్రస్తుతం ఉదయం 10:15 గంటల సమయంలో సెన్సెక్స్ 876 పాయింట్ల నష్టంతో 82,798 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 286 పాయింట్ల నష్టంతో 25,520 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీ సూచీల్లో మ్యాక్స్ ఫైనాన్సియల్స్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ ఫోర్జ్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (ఒష్ఠుతీవ ఖుతీనెవ్ అవషం). ముత్తూట్ ఫైనాన్స్, కేపీఐటీ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టాటా టెక్, హిందోల్కా మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1245 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 339 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.68గా ఉంది.

# స్పోర్ట్స్

## మర్క్రమ్ కెప్టెన్ ఇన్నింగ్స్.. ప్రపంచకప్‌లో సఫారీల హ్యాట్రిక్..!

గత సీజన్ రన్నరప్ దక్షిణాఫ్రికా ఈసారి దుమ్మురేపుతోంది. తమ ఆటకు తిరుగులేదని చాటుతూ లీగ్ దశలో బలమైన న్యూజిలాండ్‌ను చిత్తు చేసి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. భారీ ఛేదనలో కెప్టెన్ ఎడెన్ మర్క్రమ్(86 నాటౌట్) అర్ధ శతకంతో కదం తొక్కగా.. కివీస్‌పై 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. అంతకుముందు మార్కో యాన్సెన్(4-40) సంచలన స్పెల్‌తో రెండొందలకు పైగా కొట్టేలా కనిపించిన బ్లాక్ క్యాప్స్‌ను 175కే కట్టడి చేసింది ప్రొటీస్ జట్టు. వరుసగా మూడో విక్టరీతో సూపర్ -8కు చేరువైంది మర్క్రమ్ బృందం.పొట్టి ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా జోరు కొనసాగుతోంది. తొలి రెండు మ్యాచుల్లో అలవోకగా గెలుపొందిన సఫారీ జట్టు ఈసారి ఫేవరెట్ న్యూజిలాండ్‌ను





మట్టికరిపించింది. ప్రత్యర్థి నిర్దేశించిన భారీ ఛేదనలో కెప్టెన్ ఎడెన్ మర్క్రమ్(86 నాటౌట్) తొలి ఓవర్ నుంచే దంచేశాడు. క్వింటన్ డికాక్(20) , రియాన్ రికెల్టన్(21)తో కలిసి కివీస్ బౌల్లను చెడుగుడు ఆడుకున్న మర్క్రమ్ అర్ధశతకంతో జట్టును విజయ తీరాలకు చేర్చాడు. పెర్గూసన్ వేసిన 18వ ఓవర్ మొదటి బంతినే డేవిడ్ మిల్లర్(24 నాటౌట్) సిక్సర్‌గా మలచగా 7 వికెట్ల తేడాతో ప్రొటిస్ టీమ్ జయభేరి మోగించింది.

**చాప్‌మన్, మిచెల్ దూకుడు..**

అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లు న్యూజిలాండ్‌ను అద్భుతంగా కట్టడి చేశారు. భీకర ఫామ్‌లో ఉన్న కివీస్ ఓపెనర్లను పడగొట్టిన మార్కో యాన్సెన్(4-40).. ప్రత్యర్థిని పవర్ ప్లేలోనే కష్టాల్లోకి నెట్టాడు. ఒత్తిడిలోనూ సాధికారిక ఇన్నింగ్స్‌తో చెలరేగిన మార్కో చాప్‌మన్(48) స్కోర్‌బోర్డును ఉరికించాడు. డారిల్ మిచెల్(32)తో 74 రన్స్ జోడించిన చాప్‌మన్.. ఆఖర్లో జేమ్స్ నీషమ్(23 నాటౌట్)ల మెరుపులతో బ్లాక్ క్యాప్స్ 175 పరుగుల చేసింది.

## దమ్ముంటే అభిషేక్ శర్మను ఆడించండి’

### సూర్యకు పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా సవాల్!




టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం కొలంబో వేదికగా జరగనున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు ఓ ఆసక్తికరమైన సవాల్ విసిరారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ గత నమీబియా మ్యాచ్‌కు ముందు కడుపులో నొప్పి కారణంగా దూరమైన సంగతి తెలిసిందే. అయితే పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘా మాత్రం అభిషేక్ కోలుకోవాలని, అతను భారత్ తుది జట్టులో ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించాడు. “అభిషేక్ శర్మ రేపటి మ్యాచ్ ఆడాలని నేను కోరుకుంటున్నాను. అతను త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. మేము అత్యుత్తమ ఆటగాళ్లతోనే పోటీ పడాలనుకుంటున్నాము” అని పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా మీడియా సమావేశంలో పేర్కొన్నాడు.గత ఆసియా కప్‌లో పహల్గాం దాడికి నిరసనగా భారత జట్టు పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. ఇది అప్పట్లో పెద్ద వివాదానికి దారితీసింది. దీనిపై స్పందిస్తూ సల్మాన్ ఆఘా.. “రేపటి మ్యాచ్‌లో క్రీడా స్ఫూర్తి కనిపిస్తుందని ఆశిస్తున్నాను” అని వ్యాఖ్యానించాడు. అయితే మరి పాక్ జట్టు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందా? అని అడగ్గా.. “అది రేపు తెలుస్తుంది” అంటూ దాటవేశాడు.పాక్ బౌలర్ ఉస్మాన్ తారిఖ్ విభిన్నమైన బౌలింగ్ యాక్షన్ ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. అతని బౌలింగ్ యాక్షన్ అక్రమమని వార్తలు వస్తున్న నేపథ్యంలో పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా అతనికి మద్దతుగా నిలిచాడు. “అతని యాక్షన్ ఇప్పటికే రెండుసార్లు క్లియర్ అయ్యింది. మీడియా అనవసరంగా హైప్ చేస్తోంది. యాక్షన్ క్లియర్ అయినప్పుడు ఇక చర్చ ఎందుకు?” అని సల్మాన్ ప్రశ్నించాడు. ఉస్మాన్ తారిఖ్ తన వింత యాక్షన్‌తో భారత బ్యాటర్లను ఇబ్బంది పెడతాడని భావిస్తున్నారు.

## నేడు కొలంబోలో పాక్ తో ఇండియా మ్యాచ్

### సమాలోచనలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నలుగురు కీలక ప్లేయర్లను బరిలోకి దిగే చాన్స్

2026 టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌తో జరిగే కీలక పోరుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. ఈ బ్లాక్‌బస్టర్ మ్యాచ్ కోసం కోచ్ గౌతమ్ గంభీర్ ఓ మాస్టర్ ప్లాన్ రూపొందించాడు. ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఒకేసారి నలుగురు మ్యాచ్ విన్నింగ్ స్పిన్నర్లను రంగంలోకి దింపేందుకు సిద్ధమయ్యాడు. అంటే, ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగే మ్యాచ్‌లో కోచ్ గౌతమ్ గంభీర్ తన స్పిన్ అస్త్రాలను పాకిస్థాన్ జట్టుపై ప్రయోగించేందుకు సిద్ధమయ్యాడు. భారత స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తిగా ఫిట్ గా ఉన్నాడు. జట్టులో చేరాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో సుందర్‌కు ఆడే అవకాశం రాలేదు. కానీ, కోచ్ గౌతమ్ గంభీర్ ఈ యువ స్పిన్ ఆల్ రౌండర్‌ను పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో నేరుగా బరిలోకి దించవచ్చని భావిస్తున్నారు. సుందర్ తన బౌలింగ్ తోనే కాదు, బ్యాటింగ్ ఆర్డర్‌లో భారీ షాట్లు కూడా కొట్టగలడు. ఇది మ్యాచ్‌లో కీలకం అవుతుంది.2026 టీ20 ప్రపంచ కప్‌లో తొలి రెండు




మ్యాచ్‌ల్లో భారత చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వలేదు. అయితే, కుల్దీప్ యాదవ్ ఆర్. ప్రేమదాస స్టేడియంలో పాకిస్థాన్‌పై ఆడే ఛాన్స్ ఉంది. పాకిస్తాన్‌తో జరిగిన 3 టీ20 మ్యాచ్‌ల్లో కుల్దీప్ 8 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో 6.58 ఎకానమీ రేటును కూడా కొనసాగించాడు. అందుకే కోచ్ గౌతమ్ గంభీర్ కుల్దీప్‌ను ఎలాగైనా ఆడించాలని కోరుకుంటాడు. గతంలో పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెట్టిన ఆర్. ప్రేమదాస పిచ్‌పై కుల్దీప్ యాదవ్ భారత్‌కు గేమ్ ఛేంజర్‌గా నిరూపించబడవచ్చు. భారత జట్టు వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ పాత్ర పాకిస్తాన్ పై చాలా ముఖ్యమైనది కానుంది. ఎందుకంటే, అక్షర్ తన ఎడమ చేతి వేలు స్పిన్ తో పాకిస్తాన్ ను ఇబ్బంది పెట్టడమే కాకుండా, బ్యాట్ తో భారీ ఇన్నింగ్స్ ఆడే సామర్థ్యం కూడా కలిగి ఉన్నాడు. పాకిస్థాన్‌తో జరిగే బిగ్ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తన నాలుగు ఓవర్లలో వీలైనన్ని ఎక్కువ వికెట్లు తీయాలని లక్ష్యంగా పెట్టుకుంటాడు. కోచ్ గౌతమ్ గంభీర్ మాస్టర్ ప్లాన్ ప్రకారం, అక్షర్ ఈ ప్రయత్నంలో కీలక ఆటగాడు కావొచ్చు.కుడిచేతి వాటం మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్పిన్ చాలా మంది బ్యాట్స్‌మెన్‌లకు అర్థం కాదు. అయితే, స్పిన్-ఫ్రెండ్లీ ఆర్. ప్రేమదాస పిచ్‌పై, వరుణ్ మరింత ప్రమాదకరమైన బౌలర్‌గా మారవచ్చు. పాకిస్థాన్‌తో జరిగిన నాలుగు టీ20ఐలలో వరుణ్ కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసుకున్నప్పటికీ, 2026 ప్రపంచ కప్‌లో తన గణాంకాలను మార్చుకోవాలని చూస్తున్నాడు. 2026లో భారతదేశం తరపున ఐదు మ్యాచ్‌ల్లో వరుణ్ ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు కేవలం 7.72 మాత్రమే.

......

# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు.




ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.




# కుర్రాళ్లను కవ్విస్తున్న అనన్య నాగళ్ల..

## సోషల్ మీడియాను షేక్ చేస్తున్న బ్యూటీ

తెలుగు అమ్మాయిలకు ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో మంచి అవకాశాలు వస్తున్నాయి. తెలుగు అమ్మాయిలో ఇప్పుడు చాలా మంది హీరోయిన్స్ గా రాణిస్తున్నారు. వారిలో అనన్య నాగళ్ల ఒకరు. మల్లేశం సినిమాతో ప్రేక్షకులను పలకరించింది. తొలి సినిమాతోనే మెప్పించింది. మల్లేశం సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తన నటనతో ఆకట్టుకుంది అనన్య నాగళ్ల. తెలంగాణలోని ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన అనన్య హైదరాబాద్ లో నే బీటెక్ పూర్తి చేసింది. ఆ తర్వాత ఇన్ఫోసిస్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగంలో కూడా చేరింది.అయితే జాబ్ చేస్తూనే షార్ట్ ఫిల్మ్ లో నటించింది. షాదీ అనే షార్ట్ ఫిల్మ్ లో నటించినందుకు ఆమెకు ఉత్తమ నటిగా సైమా అవార్డ్ అందుకుంది. ఆ తర్వాత ప్రియదర్శితో కలిసి మల్లేశం అనే సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. పవన్ కల్యాణ్ వకీల్ సాబ్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఆ తర్వాత మ్యాస్ట్రో, ఊర్వశివో రాక్షసివో, శాకుంతం, మళ్లీపెళ్లి, పొట్టేల్, తంత్ర తదితర సినిమాలతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. కానీ హిట్స్ మాత్రం సొంతం చేసుకోలేకపోతుంది. 12 సినిమాలు చేసిన ఈ అమ్మడు కేవలం 2 హిట్స్ మాత్రమే అందుకుంది.బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నపటికీ సక్సెస్ మాత్రం అందుకోలేకపోయింది ఈ అందాల భామ. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ మెప్పిస్తుంది ఈ అమ్మడు. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు మెప్పిస్తున్నాయి.

# ఆకట్టుకుంటున్న 'శ్రీనివాస మంగాపురం' ఫస్ట్ లుక్




వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది.విడుదలైన పోస్టర్‌లో "ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని" అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# రాజాసాబ్ 'డూప్' వివాదం..

## ట్రోలర్లకు మాళవిక మోహనన్ అదిరిపోయే కౌంటర్!



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందిన 'ది రాజాసాబ్' చిత్రంపై వస్తున్న ట్రోల్స్‌కు హీరోయిన్ మాళవిక మోహనన్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ సినిమాలో తను చేసిన యాక్షన్ సీక్వెన్స్‌ల కోసం డూప్ వాడారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి ఆమె స్వయంగా క్లారిటీ ఇచ్చారు. సినిమా ఓటీటీలోకి వచ్చిన తర్వాత, విలన్ గ్యాంగ్‌లో నటించిన రోన్సన్ విన్సెంట్ ఒక ఫోటోను షేర్ చేయగా.. అందులో మాళవిక వేసుకున్న దుస్తుల్లోనే ఒక పురుష స్టంట్ మాన్ ఉండటంతో, ఆమె అసలు ఫైట్స్ చేయలేదంటూ నెటిజన్లు విమర్శలు మొదలుపెట్టారు.దీంతో ఈ వార్తలపై స్పందించిన మాళవిక, తాను స్వయంగా రోప్ సాయంతో స్టంట్స్ చేస్తున్న బిహైండ్ ది సీన్స్ వీడియోలను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. తనకు చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టమని తెలిపిన మాళవిక, శారీరక సవాలుతో కూడిన పనులు చేయడం అలవాటు కాబట్టి తన యాక్షన్ సీన్లను తనే స్వయంగా చేశానని ఆమె స్పష్టం చేసింది. సాధారణంగా సినిమాల్లో అత్యంత ప్రమాదకరమైన షాట్స్ చేసేటప్పుడు నటీనటులకు దెబ్బలు తగలకుండా ఉండేందుకు ప్రొఫెషనల్ స్టంట్ డబుల్స్ ఉండటం సినిమా రంగంలో కామన్ అని ఆమె వివరించారు. ఈ సందర్భంగా తనకు స్టంట్స్ నేర్పించిన సదరు స్టంట్ మాన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, అనవసరపు విమర్శలకు ఆమె తెరదించారు.

# 'విశ్వనాథన్ అండ్ సన్స్'గా సూర్య? వైరల్ అవుతున్న టైటిల్!



తమిళ అగ్ర దర్శకుడు సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించి ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. చూబతీఅఝు46 గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కి 'విశ్వనాథన్ అండ్ సన్స్' అనే టైటిల్‌ను చిత్ర యూనిట్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకోగా.. కేవలం ఐదు రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉండటంతో నిర్మాతలు పోస్ట్ ప్రొడక్షన్ పనులపై దృష్టి సారించారు.ఈ చిత్రం విడుదల తేదీపై నిర్మాత నాగవంశీ క్లారిటీ ఇస్తూ.. సూర్య నటిస్తున్న మరో చిత్రం 'కరుప్పు' విడుదలైన మూడు నాలుగు నెలల తర్వాతే ఈ సినిమా థియేటర్లలోకి వస్తుందని స్పష్టం చేశారు. 'కరుప్పు' చిత్రం ఏప్రిల్ 2026లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉండటంతో, వెంకీ అట్లూరి దర్శకత్వంలోని ఈ మూవీ జూలై లేదా ఆగస్టు 2026లో విడుదల కానుంది. సూర్య కెరీర్‌లో విభిన్నమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com